بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 28.7.2017 (TELUGU)**

**దైవభీతిలో ప్రగతి చెందుట, అల్లాహ్ తఆలాతో తన సంబంధమును పెంచుకొనుట, పరస్పర హక్కులను చెల్లించుట, ఒకరు మరొకరి కొరకు తమ త్యాగ భావాలను, ప్రామాణికమును పెంచుకొనుటయే సభలో పాల్గొను ఉద్ధేశము. కనుక వినమ్రతతో సభా కార్యక్రమాలలో పాల్గొనగలరు, ఉపన్యాసములను వినగలరు, సాధ్యమైనంత వరకు వాటిని ఆచరించుటకు ప్రయత్నించు ఉద్ధేశముతో వినవలెను.**

*హజ్రత్ అమీరుల్ మూమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 28.7.2017 తేదీన హదీఖతుల్ మహ్దీ, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి.

అల్లాహ్ తఆలా కృపానుసారము నేటి నుండి ఇంగ్లాండ్ వార్షిక సభ ప్రారంభమగుచున్నది. ఈ సభను అల్లాహ్ తఆలా అన్ని విధాలా సఫలము, శుభదాయకము చేయాలని ఈ రోజులలో దుఆల వైపు అధిక శ్రద్ధ చూపగలరు, స్థోమతి గల వారు దానములు కూడ చేయగలరు. అన్ని విధాలా సభ సఫలము కావాలని, శత్రువుని ప్రతి దుష్టత్వము నుండి తప్పించుకొనుటకు ఇక్కడ పాల్గొనువారు కూడ, ప్రపంచములోని వివిధ దేశములలో నివసించుచు ఎమ్.టి.ఏ.ద్వారా సభా కార్యక్రమాలను వింటున్న వారు కూడ దుఆ చేయగలరు. అథితులకు ఆథిత్య మర్యాదలు చేసే సేవకులకు సభా అథితుల ఆథిత్యము ఎలా చేయాలో గత ఖుత్బాలో సూచించితిని. అథితిపై కూడ కొన్ని కర్తవ్యములు, బాధ్యతలు యుండును, అతడు వాటిని చెల్లించవలెనని నేడు సంక్షిప్తముగా వివరింతును. ఇస్లాంలో అథితికి పెద్ద హక్కు గలదు. కాని ఇస్లాం మధ్యేమార్గమును సూచించు బోధనను అందించు ధర్మము. ఒక్క వైపు వారికే బాధ్యతలను సూచించి, ఉపదేశించక మీరు కూడ మీపై మోపబడిన తమ కర్తవ్యములను, బాధ్యతలను చెల్లించవలెనని రెండవ వైపు వారికి కూడ సూచించును. సోదరభావము, ఆప్యాయతతో కూడిన సమాజ స్థాపనకు ఈ విషయమే కారణమగును. సభలో పాల్గొను సభ్యుల తప్పుడు వ్యవహారము వలన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అసంతృప్తిని వ్యక్తపరచుచు ఆ కాలములో ఒక సారి సభను నిర్వహించలేదు. అనగా వచ్చిన అథితులు తమ కర్తవ్యములు, హక్కులను చెల్లించక వారి అలైహిస్సలాం బాధ, అసంతృప్తికి కారకులైరి. సభలో పాల్గొనువారి ద్వారా నేరుగా వారికి ఏదేని బాధ కలిగినందుకు అసంతృప్తిని వ్యక్తపరచలేదు. సభలో పాల్గొను మీరు పరస్పరం తమ హక్కులను చెల్లించడం లేదని, పరస్పరం హక్కులను చెల్లించకపోవడమే కాక స్వార్థము, అహంకారమును వ్యక్తపరచుచున్నారని తెలిపిరి. ఏదో ప్రాపంచిక జాతరగా భావించినట్లు మీరు వ్యవహరించు చున్నారు. దైవభీతిలో ప్రగతి చెందుట, అల్లాహ్ తఆలాతో తన సంబంధమును పెంచుకొనుట, పరస్పర హక్కులను చెల్లించుట, ఒకరు మరొకరి కొరకు తమ త్యాగ భావాలను, ప్రామాణికమును పెంచుకొనుటయే సభలో పాల్గొను ఉద్ధేశము. ఈ ప్రామాణికమునకు ప్రజలు చేరుకోవడం లేదని గ్రహించి వారికి చాలా బాధ కలిగెను. ఆ బాధను వారు స్పష్టముగా వ్యక్తపరచిరి. కనుక సభలో పాల్గొను అథితులు కేవలం అథితులు మాత్రమే కాదు. అథితుల స్థాయిలో తమకు మంచి, సౌకర్యవంతమైన వసతులను ఆశించక త్యాగపు గొప్ప ప్రామాణికమును పొందువారు కావలెను. అల్లాహ్‌తో సంబంధము, ఆధ్యాత్మికతలో అభివృద్ధి, పరస్పర హక్కులు చెల్లించుటయే సభ నిర్వహించు

ఉద్ధేశము. వాటిని ప్రతి ఒక్కరు దృష్టిలో వుంచుకోవలెను. కాని జమాఅతేతర అథితులకు సౌకర్యము కలిగించవలెను. వారి ఆథిత్యములో తమ వనరులను బట్టి సాధ్యమైనంత వరకు వారికి ఆథిత్య హక్కు చెల్లించవలెను. ప్రత్యేకంగా కొన్ని జాతుల నాయకులైన అథితులకు మంచిగా ఆథిత్యమందించవలెను. జాతుల నాయకులు మీ వద్దకు వచ్చినచో వారిని గౌరవించి, అథితి మర్యాదలు చేయవలెనని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము కూడ గలదు.

ఇదే విధముగా సత్యాన్వేష కొరకు చాలా మంది వస్తారు. ఎవరైనను వారికి అథితి మర్యాదలు పూర్తిగా మనము చేయవలెను. ఇదే విషయమును మనకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సూచించిరి. మీకు ఎవరైనా తెలిసినా తెలియక పోయినా, చిన్న వారైనా, పెద్ద వారైనా, ధనికులైనా పేదలైనా ప్రతి ఒక్కరికి సమానంగా అథితి మర్యాదలు చేయవలెనని వారు సేవకులకు సూచించేవారు. కనుక సభలో పాల్గొనుటకు వచ్చిన అహ్మదీయులు తమను తాము అథితులు, ఆథిత్య సేవకులు గాను భావిచంలెను. అప్పుడే త్యాగ భావము పెరుగును. సభా వాతావరణము శాంతియుతంగా, ప్రేమానురాగముతో నిండును. ఆథిత్యమిచ్చిన వ్యక్తికి ఇబ్బంది కలుగకుండా అతనికి సౌకర్యము కల్పించాలని అథితి సదా కృషి చేయవలెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము కూడ ఇటులనే గలదు. సభా రోజులలో ఇక్కడ తాత్కాలిక ఏర్పాట్లు చేయబడును. కనుక ఇక్కడ విడిది చేసేవారికి శాశ్వత ఏర్పాట వల్లె విశ్రాంతి, సౌకర్యము ఏర్పాటు చేయలేము. అథితులు సేవకులతో మృదువుగా, ఆప్యాయతతో మాట్లాడుచు తమ అవసరాలను కోరవలెను. సేవకులు నిస్సహాయత వ్యక్తపరచినచో ఆనందము, సంతోషముతో వారి నిస్సహాయతను అంగీకరించవలెను.

వచ్చే ప్రతి అహ్మదీ తనను తాను కేవలం అథితిగా మాత్రమే భావించకూడదు. సభలో పాల్గొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆలకు వారసులై, సభా శుభములతో లబ్ది పొంది, తమ ఆధ్యాత్మికతలో ప్రగతి చెందు ఉద్ధేశముతో పాల్గొనవలెను. చిన్న చిన్న ప్రాపంచిక వసతులు, విషయముల కొరకు తమ సమయమును వృధా చేయకూడదు, వాతావరణమును కలుషితం చేయకూడదు. ఎటువంటి పరిస్థితులైనా, ఎవరి వ్యవహారము ఎటుల యున్నను మీరు సత్ప్రవర్తన, సహనము, ఉన్నతముగా వ్యవహరించవలెనని నేను మరొక్కసారి సేవకులకు సూచించుచున్నాను. ఈ మూడు రోజులలో అథితులకు ఎటువంటి భోజనము అందించబడినా వారు స్వీకరించవలెను. కొన్ని శాఖలలో అధికారులైనను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అథితుల సేవలో శుభము గలదని సెలవులు తీసుకొని ఒక ఉత్సాహము, స్ఫూర్తితో భోజనము వండుతారు. కనుక భోజన రుచిలో ఏదైనా తేడా కనిపించినచో ఫిర్యాదు చేయవలసిన అవసరం లేదు. భోజనము వడ్డించేవారు, అందించేవారు కూడ అథితికి భోజనము ఇచ్చేటప్పుడు మర్యాదతో ఇవ్వవలెను. ఎవరైనా పది సార్లు కూర అడిగినా, తనకిష్టమైన కూర వేయించుకోదలచినా వడ్డించండి. భోజనము వడ్డించే చోట కొన్ని సార్లు చిన్న చిన్న విషయముల వలన గందరగోళ పరిస్థితి ఏర్పడును. కనుక జాగ్రత్తగా వ్యవహరించవలెను.

సెక్యూరిటి సమస్యలు ప్రతి సంవత్సరం పెరుగుచున్నవి. కనుక సెక్యూరిటి చెకింగులో కూడ పూర్తిగా సహకరించగలరు. తమ ఎమ్.కార్డు, గుర్తింపు కార్డు లేదా పరిచయ పత్రము చూపించవలసిన చోట తప్పక చూపించగలరు. ఎన్ని సార్లు కోరినా చూపించగలరు. తమ కార్డు, ప్రత్యేక ప్రాంత కార్డు తమ వద్దనే వుంచుకోగలరు, మరొకరికి ఇవ్వకూడదు. ప్రతి చోట సందర్శించే అనుమతి కార్డు యున్నచో దానిని మరొకరికి ఇవ్వకూడదు. జాగ్రత్తలు పాటించవలెను. ఎమ్స్ కాక ఎవరికైనా రెండు కార్డులు జారీ అయినచో చెక్ చేయగలరు. ఒకే పేరుతో

రెండు కార్డులు యుండవలెను.

ఇదే విధముగా ఈ సంవత్సరం తమ వెంట నీళ్ల సీసాలు తెచ్చుకునే అథితులు కూడ చెకింగ్‌లో సహకరించగలరు. ఎందుకనగా ప్రభుత్వ శాఖల నుండి ఈ విషయము మాకు సూచించబడెను. ఇవన్ని రక్షణ కొరకు చేపట్టుచున్న చర్యలు కనుక అందరు సహకరించవలెను. సెక్యూరిటి సిబ్బంది కూడ తెలిసినా, తెలియకపోయినా, ఉద్యోగులైనా కాక పోయినా, పదవిదారులైనా కాక పోయినా అందరిని చెక్ చేయవలెను. అందుకే ఈ విషయములో ఎవరు అవమానమును భావించరాదు. చెకింగ్ చేసేవారు కూడ వెనుకాడవలసిన అవసరం లేదు.

ఇదే విధముగా ప్రతి ఒక్కరు తమ చుట్టు ప్రక్కల పరీక్షించుచుండవలెను. ఇదెంతో ముఖ్యము. నేనింతకు ముందు చెప్పినట్లు అల్లాహ్ తఆలా అన్ని విధాలా సభను సఫలము చేయుటకు ఈ రోజులలో దుఆల వైపు చాలా శ్రద్ధ వహించుట అన్నిటికంటే ముఖ్యము. సభా కార్యక్రమాలను వినవలెను, అనవసరంగా బయట తిరగకూడదు. నిర్వహకులకు, సేవకులకు ఇంతకు ముందు అనేక సార్లు చెప్పినాను, మరొక సారి చెప్పుచున్నాను ప్రజల సౌకర్యము కొరకు నిర్వహకులు అధికాధికముగా ప్రయత్నించవలెను. కొందరు తొందరపాటు వలన లేదా ఉదయం తినే అలవాటు లేనందున ఏమియును తినకుండా వస్తారు. అటువంటి వారు ఇక్కడికి వచ్చి తింటారు. తద్వారా ఆలస్యమగును. చాలా సమయము వరకు ఆకలితో యున్నందున ఆరోగ్యము క్షీణించ సాగును. కొందరు రోగులు చాలా సమయము వరకు ఆకలితో యుండలేరు. ఇటువంటి వ్యక్తులకు భోజనశాలలో తినే వస్తువులు ఏర్పాటు చేయవలెను. అక్కడ సేవకులు యుండవలెను. ఇటువంటి స్థితి ఏర్పడినప్పుడు అథితులు త్వరగా భుజించి సత్వరమే తిరిగి వచ్చి సభ కార్యక్రమమును వినవలెను.

అందరు సభలో పాల్గొనుటకు మార్కెట్ పూర్తిగా మూసివేలయవలెను, ఏదేని స్టాల్ లేదా దుకాణములో దకాణాదారుడు కూడ యుండకుండా నిర్వహకులు గమనించవలెను. అక్కడ సెక్యూరిటి ఏర్పాట్లు చేయవలెను. సెక్యూరటి ఏర్పాట్లు తగిన విధముగా యుండుటకు మార్కెట్ విభాగ సెక్యూరిటి బాధ్యత. విలువైన వస్తువులు యున్నందున సెక్యూరిటి పట్ల సంతృప్తి లేనిచో మార్కెట్‌లో ఒక వైపున దుకాణము యుండవలెను, సభా కార్యక్రమాలను తిలకించుటకు అక్కడ టీ.వి. ఏర్పాటు చేసుకోవలెను.

ప్రతి సంవత్సరము మాదిరిగా ఈ సంత్సరం కూడ ప్రదర్శన శాలలు ఏర్పాటు చేయబడునని కూడ నేను తెలుపదలచితిని. వీటిలో రివ్యూ ఆఫ్ రీలిజియన్స్ ప్రదర్శన శాల, కఫనె మసీహ్ (శవ వస్త్రము) ప్రదర్శన శాల కూడ ఏర్పాటగును. ఈ అంశముతో ముడిపడియున్న ముస్లిమేతర నిపుణులు కూడ వచ్చుచున్నారు. వారు ప్రసంగింతురు, ప్రశ్నలకు సమాధానములిత్తురు. అభిరుచి గల వారు ప్రయోజనము పొందవలెను.

ఇదే విధముగా ఈ సారి అల్ ఖలమ్ ప్రాజెక్టు కూడ రివ్యూ ఆఫ్ రీలిజియన్స్ ఆధ్వర్యములో నిర్వహించబడును. పవిత్ర ఖుర్ఆన్‌లోని ఏదేని ఒక సూక్తి వ్రాయుటకు అక్కడ అవకాశము లభించును. ఇందులో ప్రజలు ఎంతో ఉత్సాహముతో పాల్గొంటారు. కనుక ఔత్సాహికులు ఇందులో పాల్గొనవచ్చును. పురాతన వస్తుతత్వ శాస్త్రము ఆధ్వర్యములో కొన్ని పుణ్య వస్తువుల ప్రదర్శన కూడ ఏర్పాటగును. ఇది తిలకించదగినది. చారిత్రక చిత్రముల ప్రదర్శన శాల ఏర్పాటగును. కాని సభ సమయములలో ఇవన్ని మూయబడునని గుర్తుంచుకోవలెను. సభ కార్యక్రమాలను అందరు శ్రద్ధగా వినవలెను, ఉపన్యాసములతో లబ్ది పొందవలెను. ఎంతో శ్రమపడి విద్వాంసులు

తమ ఉపన్యాసములను సిద్ధము చేస్తారు. వాటితో పూర్తిగా లబ్ది పొందవలెను. తమకిష్టమున్న ఉపన్యాసకులు లేదా అంశములను మాత్రమే శ్రద్ధగా విని, ఆసక్తి కనబరచి ఇతరములను నిర్లక్ష్యము చేయుట సరికాదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. ఉపన్యాసములలో చెప్పబడే మాటలకు మాత్రమే పరిమితమగుటను నేను నా జమాఅత్, నా కొరకు స్వయముగా, నా ఆత్మ కొరకు ఇష్టపడను. ఉపన్యాసకుడు ఎంతటి మాంత్రికముగా ప్రసంగించుచున్నాడని, మాటలలో ఎంతటి బలము గలదని మాత్రమే ఉద్దేశము కాకూడదు. నేనీ విషయముతో సంతృప్తి పడను. అల్లాహ్ కొరకే ప్రతి పని జరుగవలెనని నేను కల్పితముగా కాక నా స్వభావము కోరును. ప్రతి విషయము అల్లాహ్ కొరకే కావలెను. అల్లాహ్ కొరకే, అతని ప్రీతి పొందుటకే మనము మాట్లాడవలెను. వినే మాటలను అల్లాహ్ మాటలని వినవలెను. ఆచరించుటకు వినవలెను. నేడు చాలా గొప్ప ఉపన్యాసమైనదని మాత్రమే మనము పాల్గొనకూడదు. శ్రద్ధగా వినగలరు. ఆచరించు ఉద్దేశముతో వినగలరు. ఉపన్యాసమును పొగుడుటకు మాత్రమే వినకూడదు. ఈ ఉద్దేశముతో వినకపోవడమే ముస్లిముల క్షీణత, వినాశనమునకు కారణమయ్యెను. ఇన్ని కాన్ఫరెన్సులు, సంస్థలు, సమావేశములు నిర్వహించబడుచున్నవి. అక్కడ నిష్ణాతులైన ప్రసంగీకులు, ఉపన్యాసకులు తమ ప్రసంగమును వినిపిస్తారు, ఉపన్యాసములు చేస్తారు, కవులు తమ జాతి స్థితిపై రోధిస్తారు. కాని ఎలాంటి ప్రభావము పడకపోవడానికి కారణమేమిటి. జాతి దిన దినము ప్రగతి వైపు పయణించే బదులు క్షీణత వైపు వెళ్లుచున్నది. మనము దీనినే చూస్తున్నాము. నేటి పరిస్థితులు మరింత భయంకరంగా మారుచున్నవి. వారు వినమ్రతతో ఈ సమావేశములలో పాల్గొనకపోవడమే ఇందుకు ముఖ్య కారణము.

పాల్గొనువారు ఈ ప్రాథమిక విషయమును అర్థము చేసుకొని వినమ్రతతో సభలో పాల్గొనవలెను. ఉపన్యాసములను వినవలెను. వీటిని మేము శక్తిమేర ఆచరించుతామనే ఉద్దేశముతో వినవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పద్య, గద్య భాగము నుండి లబ్ది పొందుట అహ్మదీ విద్వాంసులపై అల్లాహ్ తఆలా ఉపకారము. అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త మాటలతో లబ్ది పొంది వారు మనకందిస్తారు. ఆధ్యాత్మిక, విద్యాపరమైన అంశములను ప్రస్తావిస్తారు. మనము వాస్తవరీతిలో సభతో లబ్ది పొందినచో మన జీవితములో ఒక విప్లవమును సృష్టించగలము. సభ ఉద్దేశములను పూర్తి చేయుటకు పాల్గొనువారందరిని అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! (ఆమీన్).

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Hafiz Syed Rasool Niyaz, Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

........................................................................

........................................................................

........................................................................